# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 65 ఆదివారం, డిసెంబర్ 29-2024, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


## ఎమ్మార్పీఎస్ బ్యానర్ రచ్చ

# పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు

మనప్రజాప్రతినిధి//రాయ్‌కోడ్:యం ఆర్ పీ యస్ సభ్యుల బ్యానర్ చింపిన ఇందూర్ రాజ్ ఫొటో స్టూడియో కు పోన్ లో యం ఆర్ పీ యస్ మండల అధ్యక్షు శ్రీకాంత్,మాట్లాడితే కేసు పెడతారా పెట్టుకోండి అంటూ మాట్లాడడడం జరిగింది ఇట్టి విషయం పై యం ఆర్ పీ యస్ అధ్యక్షులు శ్రీకాంత్ మరియు సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు వెంటనే యస్ ఐ స్పందించి అట్టి వ్యక్తిని పిలిపించి అడుగగా తప్పయింది అని చెప్పడం తో మండలం లోని యం ఆర్ పీ యస్ అధ్యక్షులు సభ్యులు పెద్ద మనసు చేసుకొని ఇంకొకసారి ఇలాంటి సంఘటనలు జరుగుతే ఎంతటి వారైనా ఊరుకోమని ఎలాంటి ఉద్యమనికి అయినా వెనుకాడబోమని సభ్యులు అధ్యకషులు తెలిప్యారు



## శ్రీహరి కుటుంబానికి ఆర్థికసాయం

# కాంగ్రెస్ నాయకులు

మనప్రజాప్రతినిధి//నర్సాపూర్:-నర్సాపూర్ 2 వార్డ్ డబుల్ బెడ్ రూమ్ కాలనికి చెందిన ఉడుగుల శ్రీహరి (33) తండ్రి శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం చేసిన...సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు జ్యోతి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చైర్మన్ మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంద పాండు గారి సహకారంతో నర్సాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన ఉడుగుల శ్రీహరి గుండెపోటుతో అతి చిన్న వయసులో మరణించడం జరిగింది.ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేనందున స్థానికులు ఈ విషయాన్ని ఎర్రబోలు రాజిరెడ్డికి తెలుపగానే వెంటనే వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజిరెడ్డి ఓబిసి సెల్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీత బాలు చందిరెడ్డి మహేష్ రెడ్డి మోత్కూరి శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్ వార్డు అధ్యక్షులు నాయిని సాయిమల్లు ఉపాధ్యక్షులు బండారి కనకరాజు ,పద్మశ్రీ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్రి భవాని కార్యకర్తలు పాల్గొన్నారు..



## సిఐటీయు వంటవార్పు కార్యక్రమంచేపట్టిన

# పంచాయతీ కార్మికులు



మనప్రజాప్రతినిధి//చేగుంట:గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చేలించాలిసి ఐ టీ యు జిల్లా కార్యదర్శి బాలమణిమెదక్ జిల్లా చేగుంట ఎంపీడీఓ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సి ఐ టీ యు జిల్లా కార్యదర్శి బాలమణి ఆధ్వర్యంలో వంట వార్పు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఇప్పటికీ ఐదు నెలలు కావస్తున్న జీతాలు లేవు, రోజు గ్రామంలో పారిశుద్ధం పని చేసుతున్న,ఎవరు పట్టిచుకోవడం లేదు, సి ఐ టీ యు ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా చేస్తే అక్రమంగా అరెస్టులు చేసి జైలు కు పంపుతురు , వేతనాలు రాక ఇవాళ కొన్ని కుటుంబాలు నడవక వాళ్ళ పరిస్థితి చాలా దారుణమైన పరిస్థితిలో ఉన్నారు, అని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వము పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి, కార్మికులకు పిఎఫ్,ఎస్ఐ కల్పించి,,కనీస వెతనం 26,000 జీతం ఇవ్వాలి , కార్మికులను రెగ్యులరేషన్ చేసి ,రిటైర్మెంట్,ఉద్యోగ భద్రత కల్పించాలి,జీవో నెంబరు 51 సవరించాలని, సి ఐ టీ యు ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ వర్కర్ మండల అధ్యక్షుడు ఎల్లం, బాలేశు, రాజు, తదితరులు పాల్గొన్నార

## ఇసుక అక్రమ రవాణాపై

# ఉక్కు పాదం

మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:జిల్లా ఎస్పీ సుబ్బారాయుడుసంఘ విద్రోహ చర్యలపై ఉక్కు పాదం మోపాలి జిల్లా ఎస్పీ శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీ చిన్నపిల్లలు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు పట్ల ప్రత్యేక శ్రద్ధ కేసుల పురోగతిపై దృష్టి పెట్టాలి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటాంప్రతి షాప్, ఊరు, గ్రామం నందు సి.సి కెమెరాలు ఏర్పాటు తిరుపతి శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం సావేరి సమావేశ మందిరం నందు జరిగిన సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారావు యుడు మాట్లాడుతూ,పోలీసులు ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే, స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయడంలో వెనకడుగు వేయకుండా చూడాలి. సామాన్య ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగినప్పుడే పోలీసు విభాగాన్ని ప్రజలు విశ్వసిస్తారు కొనియాడారు తిరుపతి ప్రపంచంలోనే ఒక ప్రత్యేకమైన పుణ్యక్షేత్రం, తిరుపతి పుణ్యక్షేత్రంలో గాంజా, మత్తుపదార్థాల అమ్మకం, సరఫరాను అరికట్టడానికి కృషి చేయాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలి. బార్లు, వైన్ షాపులు వారికి కేటాయించిన టైం ప్రకారం మాత్రమే తెరిచి ఉంచాలి. ప్రతి షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలి అదేవిధంగ పెండింగ్ కేసులను కూడా త్వరగా పూర్తి చేస్తామని వివరించారు.



# విద్యుత్ సమస్యలపై అవగాహన

మనప్రజాప్రతినిధి//ఏర్పేడు: ఇంజనీర్ సురేంద్ర నాయుడు....విద్యుత్ సమస్యల మీద సూపర్ ఇండెంట్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు ఏర్పేడు మండలం లో విద్యుత్ కార్యాలయం లో రైతు సదస్సు లో పాల్గొని రైతుల యొక్క సమస్యలను చర్చించి వాటికి అవసరం అయ్యే సామాగ్రి ని సైతం అందుబాటులోకి తీసుకొస్తారని ప్రజలకు చెప్పడం జరిగింది . ఈ సదస్సులో ముఖ్యంగా లో ఓల్టేజ్ సమస్యలుట్రాన్స్ఫార్మర్ ల మరమ్మతుల సమస్యలు11 కేవి లైన్ లు మరియు సబ్‌స్టేషన్ యొక్క మరమత్తులు ప్రతి ట్రాన్స్ఫార్మర్ యొక్క డీటెయిల్డ్ రిపోర్ట్ ను సేకరించి ప్రతి ట్రాన్స్ఫార్మర్ యొక్క బాధ్యత లైన్ మన్ మరియు ఆహ్ ఏరియా యొక్క లైన్ ఇన్స్పెక్టర్ కి అప్ప చెప్పడం జరిగింది ఏస్ ఈ రైతులకు ట్రాన్స్ఫర్ కాలిపోయినప్పుడు దానిని మార్చుకొనుటకు దూరముగా వెళు _న్నామని ఫిర్యాదు చేయగా అందుకుగాను ఎస్సీ సురేంద్ర నాయుడు తక్షణమే స్పందించి టి ఆర్ వింగ్ కు తగిన సూచనలను ఇచ్చి మరుక్షణమే ఆరు ట్రాన్స్ఫార్మర్లను సాంక్షన్ చేయడం జరిగింది మండలంలోని ఎక్కడ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన తక్షణమే మరమ్మత్తులు జరిగేలా అతివేగంగా చేపిస్తామని ప్రజలకు తెలియజేశారు ఈ





కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏ డి ఈ సుబ్రహ్మణ్యం , శ్రీకాళహస్తి ఏ ఏ ఓ నాగేశ్వరరావు , ఏర్పేడు ఏఈ వాసు దేవయ్య , జేఈ రుతికమణి సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ సదస్సు లో పాల్గొన్న రైతులుమండల ప్రెసిడెంట్ అయినటువంటి పున్నారావు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య,, ఆమందూరు సర్పంచ్ గుణ యాదవ్ శేషమ్మ నాయుడు ,పంగూరు యొక్క వినియోగదారుడుమనోహర్ నాయుడు వెంకట కృష్ణమ్మ నాయుడు , టిడిపి బీసీ పార్లమెంటు ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం,ఏర్పేడు నిరంజన్ , పెద్దబ్బ పాల్గొన్నారు

# వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

సత్తుపల్లి// మన ప్రజాప్రతినిధి : భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని రామకృష్ణ మఠం హైదరాబాద్ శాఖ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ తెలియజేశారు. రామకృష్ణ -వివేకానంద బావ ప్రచార పరిషత్ 6వభక్త సమ్మేళనము



మొదటి రోజు కార్యక్రమం శనివారం సత్తుపల్లి పట్టణంలో స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి సభా వేదిక వద్దకు రెండువేల మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన జరిగింది. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ ఈ ప్రదర్శనను ప్రారంభించారు.ప్రథమ సమావేశంలోరామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షులు స్వామి బోధమయానంద మహారాజ్“ ధీర విద్యార్థికి వివేకానందుని వీర ప్రబోధం” అంశంపై మాట్లాడుతూ.... వివేకానందుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మనసులో ఆధ్యాత్మిక వెలుగును నింపుకోవాలని సూచించారు. దృఢ సంకల్పం , పవిత్ర ఆశయం కలిగి ఉంటే సత్ఫలితాలు సాధించవచ్చు అని సూచించారు. ఏకాగ్రతకు సాధన అవసరం. విజయవాడ శాఖ రామకృష్ణ మిషన్ నిర్వాహకులు స్వామి శతక కంఠానంద మహారాజ్ “ఏకాగ్రత రహస్యం” అంశంపై మాట్లాడారు. జ్ఞాన సంపాదనకు ఏకైక మార్గం ఏకాగ్రతను కలిగి ఉండటమే అని వివరించారు. ధ్యానము ఏకాగ్రతను పెంచుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.....గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి........ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా వచ్చిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ్లాడుతూ....వివేకానందుని స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గెలిపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.అపజయాలకు కృంగిపోకుండా ఒక లక్ష్యంతో పనిచేయడం వల్లనే తాను సత్తుపల్లి నియోజకవర్గానికి మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యే కాగలిగానని తెలిపారు. లక్ష్యంతో పని చేస్తే విజయ తీరాలను చేరవచ్చని స్ఫూర్తిదాయక ప్రసంగం ఇచ్చారు. మనసులో దైవత్వం నింపడమే అన్ని మతాల సారాంశం



అన్నారు.తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదే అనే విషయం విద్యార్థులు గమనించాలని హితవు పలికారు......మధ్యాహ్నం విద్యార్థులచే యువ సమ్మేళనం జరిగింది.శ్రీ రామకృష్ణ వివేకానంద భావజాలం జీవిత చరిత్రకు సంబంధించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా వారి జీవిత చరిత్రలకు సంబంధించి నిర్వహించిన ప్రతిభా పరీక్షలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సత్తుపల్లి డివిజన్లోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల సహకారంతో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ట్రాక్టర్ బోల్తా పడి 17 మందికి తీవ్ర గాయాలు



మనప్రజాప్రతినిధి//చేగుంట:మెదక్ జిల్లా మసాయి పేట్ మండల కేంద్రం లో మిల్లర్ ట్రాక్టర్ బోల్తా పడి 17 మందికి తీవ్ర గాయాల పాలైన ఘటన మాసాయిపేట మండలం లో గ్రామ శివారులో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే . చేగుంట మండలం అంతగిరి పల్లి గ్రామంలో నుండి 17 మంది కూలీలు చిన్న శంకరం పేట మండలం సూరారం గ్రామంలో ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేయడానికి మిల్లర్ ట్రాక్టర్ పై వెళ్తున్నారు మాసాయిపేట్ గ్రామ శివారులోకి వెళ్ళగానే మిల్లర్ ట్రాక్టర్ బంపర్ విరిగి బోల్తా కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో పదిమందికి తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు అయ్యాయి స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## వ్యక్తి మరణానికి కారణమైన మైనర్ బాలుడిని జువెనైల్ హెూమ్ కు తరలింపు




మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల:ఈ సందర్భంగా చందుర్తీ సి.ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...రుద్రంగి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో తేదీ: 18.12.2024 రోజున రెండు ద్విచక్ర వాహనలు ఢీకొనడంతో కంటే రాములు,వయసు 72 అనే వ్యక్తి మరణించగా కంటే నర్సయ్య ఏరెడ్డి ఫిర్యాదు మేరకు మైనర్ కు ద్విచక్ర వాహనం ఇచ్చిన మైనర్ వ్యక్తి తల్లి పై కేసు నమోదు చేసి గతంలో రిమాండ్ కి తరలించడం జరిగిందని,అలాగే ఈరోజు మైనర్ బాలుడిని జిల్లా ప్రొబేషనరీ అధికారి మరియు జువెనైల్ బోర్డు ముందు ప్రవేశ పెట్టగా జువెనైల్ బోర్డు ఛైర్మన్ ఆదేశాలతో మైనర్ బాలుడిని జువెనైల్ హెూమ్ కు తరలించడం జరిగిందని చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు..జిల్లాలో మైనర్ డ్రైవింగ్ పై తరచు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## పేదల నేస్తం సేవాసంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 28:సత్తుపల్లి సిద్ధారం రోడ్ లో గల స్వర్ణిక దివ్యాంగుల ఆశ్రమంలో ఆహార పొట్లాలను, బ్రెడ్ ప్యాకెట్లను, స్వీట్స్ ను పేదల నేస్తం సేవా సంఘం వారు అందించారు. సేవా సంఘం అధ్యక్షుడు పాలడుగు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పుట్టినరోజులు, శుభకార్యాలు దివ్యాంగుల మధ్య జరుపుకోవాలని అందరూ వారికి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మరియు ఆశ్రమ నిర్వాహకులు రవిని అభినందించారు.కార్యక్రమంలో వెంకట సాయి,హర్ష,బాజీ బాబా,నాగేషు,సురేషు మరియు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం లేదనే దానికి
# ఈ ఘటన నిదర్శనం

మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి: భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నవారిని ఎవరైనా ఓదార్చి అక్కున చేర్చుకుంటారు. అందులోనూ భర్తను పోగొట్టుకున్న భార్యకు అత్తింటి వారు అండగా నిలుస్తారు. కానీ శ్రీకాళహస్తి మండలం, లోబావి ఎస్టీ కాలనీ యందు జరిగిన ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసింది. భర్తను దూరం చేసుకుని25 రోజులైనా గడవక ముందే. భర్త ఇంట్లో అత్త ఆడబిడ్డ అసలు రంగు బయటపడింది. విధవరాలైన





యువతిని పసి బపిడ్డలతో కలిపి బయటకు వెళ్లగొట్టేలా చేస్తోంది. ఈమె పేరు రోజ 22 సం 25 రోజుల ముందే భర్త చిరంజీవి 35సం లెఫర్ సి వ్యాధి ఎక్కువ అవడంతో చనిపోయాడు. అతడు కూలీ ఉన్న ఒక్క ఆధారం కూడా పోవడంతో ఇప్పుడు ఆడబిడ్డ, భర్త అమ్మ ఆమె ఆస్తిని కాజేయాలనుకున్నారు. ఇంటి నుంచి జుట్టుపట్టి లాగి బయటకు తోశారు. ఆమెకు సాయంగా మాట్లాడిన వారిని పచ్చి బూతులు తిట్టడానికీ సిద్ధమయ్యారు. అసలు ఈ ఘటన కథ ఒక్కసారి చూద్దాం రేణిగుంట మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రోజా టెన్త్ వరకు చదువుకుంది శ్రీ కాళహస్తి మండలం లోబావి ఎస్టీ కాలనీకి చెందిన చిరంజీవి అనే అబ్బాయిని 2012 లో ప్రేమించి ప్రేమ పెళ్లిని చిరంజీవి కుటుంబీకులు వ్యతిరేకిస్తూ వచ్చినారు అయినా చిరంజీవి రోజా కలిసి వేరే కాపురం పెట్టి జీవనం సాగించే సమయంలో వీళ్ళకి ఒక్క కుమారుడు కూడా పుట్టాడు కుమారుడు పేరు దీక్షిత్ కుమార్, చిరంజీవికి కుష్టు వ్యాధి ఉండడం వలన ఆ వ్యాధి ఎక్కువ అవడంతో అనారోగ్యంతో 25 రోజుల క్రితం చనిపోయినాడు, దీనిపైన అధికారులకు ఫిర్యాదు చేశారా. వాళ్లు ఏమన్నారు. ఈమెకు ఎలా న్యాయం జరుగుతుంది. అధికారులు ఈమెకు న్యాయం చేస్తారని చూసిన ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు..

## ఘనంగా వంగవీటి మోహన్ రంగ
# వర్ధంతి వేడుకలు

మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా: బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి వేడుకలు చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ తిమ్మప్ప దేవాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాధా రంగా మిత్రమండలి సభ్యులు





మాట్లాడుతూ పోరాటయోధుడు వంగవీటి మోహన్ రంగా వర్ధంతి వేడుకలు చంద్రగిరిలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆయన ఆశయాలు అనుగుణంగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, గోపినాథ్ రాయల్, దండు లక్ష్మీపతి, డి.వి.రమణ, హేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి






మనప్రజాప్రతినిధి// మద్దూరు డిసెంబర్ 28:డీఎస్పీ లింగయ్యప్రతి ఒక్కరు నిట్ టర్న్అవుట్,క్రమశిక్షణసమయపాలన పాటించాలిప్రజల మన్ననలు పొందేలావిధులునిర్వర్తించాలిగ్రామాలలో సీసీ కెమెరాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలవిలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగాపర్యటించాలిడీఎస్పీనారాయణపేట జిల్లా మద్దూరు మండల పోలీస్ స్టేషన్ ను సబ్ డివిజన్పోలీస్అధికారిలింగయ్యమొదటగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీసు సిబ్బంది యొక్క పరేడు ను నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిదిలో నమోదైన కేసులకు సబంధించిన ఫైళ్లను, రికార్డులను పరిశీలించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు సాంకేతికత పరిజ్ఞానం ఆర్టికల్స్ పై పరిజ్ఞానం కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ తో కలిగి ఉండాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం పొందేలా చేయాలని సూచించారు. అలాగే దొంగతనాల నిర్మూలన కొరకు ముందస్తు చర్యలు భాగంగా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. దొంగతనాలు గురించి గ్రామాలలో, కాలనీలలో, దుకాణాల్లో సీసీ కెమెరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై రామ్ లాల్, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆకతాయి బైక్ రైడర్స్ కు
# తాటతీస్తా

మనప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా: యువతకు వణుకు పుట్టిస్తున్న ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు..సైలెన్సర్ లను రోడ్ రోలర్ సహాయంతో నుజ్జు నుజ్జు పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వండి కానీ దానిని హద్దులో ఉంచండిర్యాష్ డ్రైవింగులను, అధిక శబ్ద కాలుష్యం కలిగించే వాహనదారులపై కఠిన చర్యలు తిరుపతి నగరంలో రోజు రోజుకు శబ్ద కాలుష్యం ఎక్కువ అవుతోంది అధిక శబ్దం చేసే వాహనాలను సీజ్ చేస్తాంసైలెన్సర్ మార్చే మెకానిక్ వారిపై కూడా కేసు నమోదు తిరుపతి నగరం నందు బుల్లెట్ వాహనాలకు అధిక శబ్దం వచ్చే విధంగా సైలెన్సర్ ఏర్పాటు చేసుకొని శబ్ద కాలుష్యన్ని కలిగిస్తునారు. వీటిపై నగరంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అధిక శబ్దం కలిగించే బుల్లెట్లను గుర్తించి, సీజ్ చేసినటువంటి సైలన్సర్ లను రోడ్డు రోలర్ ద్వారా ద్వంసం చేయడం జరిగింది. అంతే కాకుండా వారి! వలన ప్రజలు పడే ఇబ్బందుల గురించి ట్రాఫిక్ పోలిస్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ నగరంలో గత కొద్ది రోజులుగా బుల్లెట్



వాహనాలకు 65 డెసిబెల్ కంటే ఎక్కువగా శబ్దం కలిగించే వాహనాలను గుర్తించాము. యువత, కాలేజీ విద్యార్థులు ఫ్యాషన్ లు కొరకు బైక్ లకు షోరూమ్ నుండి రిజిస్టరుగా వచ్చిన సైలెన్సర్ లను మార్చి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తునారు. శబ్ద కాలుష్యం వలన మోటారు వాహన చట్టానికి వ్యతిరేకంగా, అతిక్రమించడంగా అవుతుంది. అధిక మోతాదులో శబ్దం వచ్చే విధంగా సైలెన్సర్ లను అమర్చుకోరాదు. దాని వలన శబ్ద కాలుష్యం అధికంగా ఉండటం వలన రోడ్డుపై ప్రయాణించే ప్రజలు భయ బ్రాంతులకు లోనవుతున్నారు. ఇందులో మీ చెల్లలు, అక్కలు, తల్లిదండ్రులు కూడా ఉండవచ్చు అలాగే నివాసాలలో ఉన్నవారు కూడా చాలా ఇబ్బందికర వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని విధాలుగా అవగాహన కార్యక్రమాలు జరుపుతూఉంది. బుల్లెట్ వాహనాలు, రేస్ బైకులు కొనుగోలుచేసే వారి తల్లిదండ్రులను గుర్తించి వారికి త్వరలో కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతోంది. వాహనదారులు ధ్వని కాలుష్యం అతిక్రమణకు పాల్పడకుండా ప్రజలు, యువత ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించాలని అందరు సురక్షితంగా ప్రయాణించే విధంగా ఉండాలని కోరుతున్నాను అని అన్నారు. అదేవిధంగా సుప్రీం కోర్ట్ మరియు హైకోర్టు గైడ్లైన్స్ ప్రకారం అందరూ కూడా హెల్మెట్ ధరించే విధంగా ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు చేయడం కూడా జరుగుతుంది ప్రజలందరూ కూడా మీ భద్రత కోసమే చెబుతున్నాం. మీరు భద్రంగా ఉంటే మీ కుటుంబ భద్రంగా ఉంటుంది మీరు సురక్షితంగా ఉంటేనే భవిష్యత్తు బాగుంటుంది, కాబట్టి అందరూ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి మీ బాధ్యతగా హెల్మెట్ ధరించి రాష్ట్రానికి తిరుపతి జిల్లా ఆదర్శంగా నిలవాలని కోరి ప్రార్థిస్తున్నాను ఆని అన్నారు. అనంతరం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహణ ర్యాలీలో పాల్గొని జెండా ఊపి ర్యాలిని ప్రారంభించి, ఎస్పీ కూడా హెల్మెట్ ధరించి వాహనం నడిపారు. ర్యాలీలో పోలిస్ అధికారులు సిబ్బంది, మహిళా విశ్వవిద్యాలయం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు వెంకటేశ్వరరావు అడ్మిన్, రవిమనోహరాచారి , ట్రాఫిక్ డి.యస్.పి రామకృష్ణ ఆచారి, సి.ఐ లు సుబ్బారెడ్డి, సంజీవ కుమార్, యస్.ఐ మరియు సిబ్బంది వారు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యలపై
# ఎమ్మార్పీఎస్ అరుణ్ అరా

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: పెంచికల్ దిన్న ఎం పీపీ ఎస్ స్కూల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని నేరేడుచర్ల ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ తింటూ నాణ్యతను తెలుసుకుంటు మరియు విద్యార్థిని విద్యార్థులు నీ ప్రతిరోజు ఇలాగే భోజనం పెడుతున్నారా అని తెలుసుకోవడం జరిగింది పిల్లల తల్లిదండ్రులు అడగటం కూడా జరిగింది. ఇటి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు వై.అరుణ్ జి.రాము కె. పవన్ వి.శ్రీను కే.నాగమ్మ ఆర్. పుష్ప ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



# వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్ ఖమ్మం వారి సహా కారంతో కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో లెప్రసీ పెషేంట్లు, వృద్దులు, వికలాంగులు, వితంతువులకుసుమారు100.మంది కుటుంబాలకు 5 కేజీలు బియ్యం బ్లాంకెట్స్ శారీస్. బట్టలు పంపిణి చేయడం జరిగిందిఈకార్యక్రమంలో స్లాప్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం రమేష్, సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, కె అనసూయ,గంగాధర్, సుజాత, రవి, శారద, మల్లయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




